Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 23 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 జూలై 16-31 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

విశ్రాంతి దినాన యేసు అప్పటికి 38 సంవత్సరముల నుండి వ్యాధితో బాధపడుచున్న ఒకని స్వస్థపరిచారు. అది విశ్రాంతి దినమగుటవల్ల ఆచారములకు విలువచ్చే యూదులు దాన్ని తప్పుగా భావించారు. స్వస్థపడిన వాడు యేసునుగూర్చి, ఆయన తనకు చేసిన మేలును గూర్చి చెప్పసాగెను. ఇందు నిమిత్తమై వారందరును యేసును హింసించారు.

*(గత సంచిక తరువాయి...)*

**అ**యినను యేసు తన శాంతమును వారికి చూపి 'శాంతమూర్తి'గా తన్ను తాను బయల్పరచుకొన్నారు.

వారాయనను హింసిస్తే ఆయనేమో దేవుని కార్యాలను గూర్చి వారికి వివరించారు.


విశ్రాంతి దినాన పని చేయుట తప్పుకాదని నిరూపించుటకు ఆయన తన తండ్రియైన దేవుని గూర్చి బయల్పరచారు. దేవుడు పనిచేయుచున్నారని, ఆలాగుననే కూమారుడైన నేనును పనిచేస్తున్నానని తెలియజేశారు. చిరాకుపడినట్లుగాని, వారిపై కోపపడినట్లుగాని బైబిల్లో దీని గురించి చూడలేము.

పుట్టు గ్రుడ్డియైనవానిని, ఆయన బాగుచేసి చూపునిచ్చారు. ఆ గ్రుడ్డివాడు బిక్షగాడు. ఈ విషయమై షరామామూలుగానే పరిసయ్యుల తెగవారు యేసును దూషించారు. యేసుతోపాటు ఈసారి ఆ బిక్షగాన్ని కూడా దూషించారు. గ్రుడ్డివాని సాక్ష్యం బలంగా ఉండుట వల్ల ఆయన్ను వారేమి అనలేకపోయారు. గ్రుడ్డివాన్ని మాత్రం నీవు కేవలము పాపివై పుట్టినవాడివన్నారు. యేసు కూడా పాపియని మేమెరుగుదుము అని అన్నారు.

అయినను ప్రభువు వారినేమి అనలేదు. దేవుడు తనకప్పగించిన కార్యములను సంపూర్తిచేయుటకై ముమ్ముందుకెళ్లినట్లు చదువగలం. ఆయనెల్లప్పుడు దేవుని కార్యాలయందే ఆసక్తి కనబర్చుచు వారందరియెడల 'శాంతమూర్తి'గా అగుపడెను.

సిలువలో ఉన్నప్పుడైతే ఆయనకు ఇరువైపుల ఉన్న దొంగలు సహితం ఆయనను దూషించారు. అయినాసరే వారిలో ఒకని ఆయన రక్షించినట్లు చూస్తాం. రక్షణ ప్రసాదించి తనతోపాటు పరదైసులో ఉండే భాగ్యాన్ని కూడా అనుగ్రహించినట్లు చూస్తాం.

2లో...




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.


★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

టివిలో చెబుతున్నది సువార్తా! 2లో...
'వెర్రిఫీరు' ఓఫీరు : పి.డి. సుందర్రావు

శరీరధారి దేవుడా? 5లో...

'ఆ ప్రవక్త' ఎవరు? 7లో...
సువార్త సులువుగా...

## ప్రభువునందు నిద్రించిన రాయసం రాధాకృష్ణమూర్తి (ఆరార్కే మూర్తి) గారి వివరాలు



5,6 & 8 ల్లో..



## బి.సి.లుగా గుర్తించాలి!

కలింగవైశ్యులను బిసిలుగా గుర్తించాలని కోరుతూ విశాఖ కలింగ వైశ్యుల (కోమటి) సంఘాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు రాష్ట్ర గవర్నరు నర్సింహన్‌కు వినతి పత్రాన్ని అందజేసామని తెలిపారు.

**N**orth **E**ast **W**est **S**outh

క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి.. రోమా 16:16

## సువార్తికుల సదస్సు

అంశం : **సంఘము**
స్థలము : విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజి

తేది : 15 ఆగస్టు (సోమవారం) 2011 నుండి 19 ఆగస్టు (శుక్రవారం) వరకు

సమయం : ఉ॥ 9:30 ని॥ల నుండి మధ్యాహ్నం 1:00 గం॥లవరకు

అడ్రసు : ఎమ్.ఐ.జి. - 62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక -44

ప్రసంగీకులు :

**సహో. రస్సెల్ జి. బెల్ గారు** (అమెరికా)
(ప్రముఖ అంతర్జాతీయ సువార్తీకులు)

**సహో. జాన్ ఓనీయల్ గారు** (అమెరికా)
(అంతర్జాతీయ సువార్తీకులు)

**సహో. టి. ప్రసన్న విజయకుమార్** (ద్రాక్షారామం)

**సహో. ఎమ్. జాన్‌డీన్, వి.వి.బి.సి.**

బస్సు రూటు : కాంప్లెక్స్/ రైల్వేస్టేషన్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు బస్సు నెంబర్ 400. ఇక్కడనుండి సమతానగర్‌కు ఆటోలో రావాలి

ప్రేమతో ఆహ్వానించువారు
**ఎమ్. శామ్యూల్ రాజు**
డైరెక్టర్, విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజి

# డబ్బే డబ్బు...



ఒకటారెండా వందలకోట్లు సాక్షి ఛానల్, పేపర్‌కు పెట్టుబడిరూపాన వెల్లువెత్తాయన్నది సిబిఐ ఎంక్వైయిరీలో బయటకొస్తున్న కొలదీ ప్రజల్లో చర్చలెక్కువవుతున్నాయి. పెట్టుబడి పెట్టిన కంపెనీలకు సిబిఐ నోటిసులతో వస్తున్న వివరాలు హాశ్చర్యపరుస్తున్నాయి. కోర్టులు అవినీతి అంతానికి ఉపక్రమించుట వల్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతుంది. పెద్దవారికి మునుపటి రోజుల్లో 'శిక్ష' అంటే ఊహే. కాని నేడది కంటికి కన్పిస్తుంది. మంత్రులేగాక ప్రముఖులు సైతం జైళ్లకెళ్లారు... వెళ్తున్నారు. దేశ ప్రజలకు ఇదెంతో సంతోషాన్ని కల్గిస్తుందని, ప్రజలకు కోర్టుల యెడల నమ్మకం ఇప్పుడింకా ఎక్కువౌతుందని విశ్లేషకులు అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. జగన్ విషయంలో ఎం జరగనుందోనన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. అవినీతి ఎవరు చేసినా వారి భరతం పట్టాల్సిందేనని ప్రజలు సంతోషంగా మాట్లాడుకుంటున్నారు. అదే కదా వారికున్నది.




## రాజీనామాలను అమోదించని స్పీకర్

స్పీకర్ నాదెండ్ల మనోహర్ తెలంగాణా నాయకుల రాజీనామాలను ఆమోదించలేదు. అందుక్కారణం.. ఆ రాజీనామాలు బావోద్వేగంతో చేసినవేనన్న అభిప్రాయాన్ని తెలిపారు.

తెలంగాణ వాసులకో శుభవార్త!
**క్రైస్తవనాడు కార్యాలయం**
2-1-49, బొంబే టాకీస్ ఎదురుగా, సదాశివపేట, మెదక్ జిల్లా
9666555066, 9704953008, 8885362270
హైద్రాబాద్, సికింద్రాబాద్ వాసులకు అందుబాటులో.. చిరునామా త్వరలో ఇస్తాం.

తూర్పుగోదావరి వాసులకో శుభవార్త!
**సామర్లకోట**
కార్యాలయ చిరునామా వచ్చే సంచికలో

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి...)

అంతటి శాంతమెవ్వరికి సొంతం? మన ప్రభువైన క్రీస్తుయేసుకు తప్ప!.

సిలువకు ముందు ముండ్ల కిరీటము అల్లి ఆయనకు పెట్టి యూదులరాజా, నీకు శుభమని చెప్పి ఆయనకు వందనము చేసారు. రెల్లుతో ఆయన తలమీద కొట్టారు. ఆయన మీద ఉమ్మి వేసారు. మోకాళ్ళూని ఆయనకు నమస్కరించి అపహసించారు. ఆయనను ఎన్నో విధాలుగా అపహసించినా ఆయన శాంతమే కనబర్చి మాబోటి వారిచే 'శాంతమూర్తి' అన్పించుకున్నారు.


యేసును సిలువ వేస్తున్నప్పుడు సిలువేసిన వారందరిని గూర్చి తండ్రియైన దేవునిని **'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక క్షమించుమని'** ఆయన వేడుకున్నారు. వారింకా యేసునుగూర్చి మాట్లాడుతూ, ఎందరినో రక్షించెను తన్నుతాను రక్షించుకొనలేడా అని అపహసించారు. నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనమని గేలి చేసారు. వారెన్ని విధాలుగా తనను అపహసించినా గేలిచేసినా ఆయన వారిని గూర్చి ప్రార్థించారు. ఆలోచిస్తే ఇది మనుష్యులకు సంభ్రమాశ్చర్యం కలిగించక మానదు. యేసు ఇంత గొప్ప 'శాంతమూర్తా' అని గ్రహించకమానరు.

బైబిలు చరిత్రకు సాక్షి. ప్రపంచానికి సంబంధించిన తొలి సంభవాల నుంచి కూడా అందరికి సులువుగా తెలిపేదే బైబిలని ప్రకటించుట దేవునిలో మనకాశీర్వాదం. బైబిలు చదివి, గ్రహించిన వారికి ఆ సంగతి సులువుగానే అవగాహనౌతుంది. అట్టి చారిత్రక గ్రంథంగా పరిగణింపబడు బైబిలునందు క్రీస్తును 'శాంతమూర్తి'గా ఘనపర్చుట ఇటువంటి వివరణలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్నిటిని మీ ముందుకు తీసుకొచ్చాం. 'క్రైస్తవనాడు' పేపరు కొరకు ప్రార్థించుడి.

**దెయ్యాలు ఉన్నాయా? నిజంగా స్వస్థతలు జరుగుతున్నాయా?**
వివరణలు త్వరలో...

# 'వెర్రిఫీరు' ఓఫీరు : పి.డి. సుందర్రావు





గత 'క్రైస్తవనాడు'లో జయశాలి కాదు భయశాలి అని అపొ. రంజిత్ ఓఫీరు ఓ చానల్లో చెప్పింది చదివారు. జయశాలి పి.డి. సుందర్రావు 'వెర్రిఫీరు ఓఫీరు' అంటూ ఏకంగా ఓ సిడినే రిలీజ్ చేసారు. ఇది 'నెట్'లో మాట్లాడినట్లు, దాన్ని అందరూ సిడిలుగా మార్చి క్రైస్తవులందరికి పంపిణి చేయాలని ఆయన వెబ్‌సైట్ చూస్తున్న శిష్యులను కోరారని సమాచారం. అలా వచ్చిన సిడినిబట్టి, ఆయన అనుచరుల మాటలనుబట్టి అనేకమంది క్రైస్తవుల అభిప్రాయాలు ఇవి. జయశాలి పి.డి. సుందర్రావు అపొ. రంజిత్ ఓఫీర్‌ను అనేక రకాలుగా విమర్శించారు. అందుకొన్ని మీకోసం...

సుమారు 2 1/2 సంవత్సరాల క్రితం అపొ. రంజిత్ ఓఫీర్ ఓ ముస్లింతో 'బైబిలు దేవుని వాక్యమా? ఖురాన్ దేవుని వాక్యమా? అన్న అంశంపై డిబెట్ జరిపారు. అందుకు సంబంధించిన సిడిలు ఆనాడే 'క్రైస్తవనాడు'కు లభించాయి. అందు అనేకం అసంబద్ధంగా కన్పించాయి. వాటిని గూర్చి జయశాలి పి.డి.యస్. రావు బిట్లు బిట్లుగా వివరిస్తున్న దాన్నిప్పుడు సిడిలుగా ఆయన వర్గీయులు విడుదల చేసారనే భావిస్తున్నారందరూ.

అపొ. అద్దంకి రంజిత్ ఓఫిర్ బైబిలును దేవుని వాక్యముగా ఆ వాదనలో నిరూపించలేక పోయాడన్నారు. బైబిలు గొప్పదనాన్ని వివరించుటకు బదులు వారిని పొగడుటకే ఇవ్వబడిన సమయంలో అత్యధిక సమయాన్ని వెచ్చించుటను పి.డి.యస్. రావు తప్పుబట్టారు. హైందవులను, ముస్లింలను ఆకట్టుకొనేందుకే ఓఫీరు ప్రయత్నిస్తాడన్నారు. హైందవుల దగ్గర హైందవుడనంటూ, ముస్లింల దగ్గర ముస్లింనంటూ పబ్బం గడిపే ఓఫీర్ దుర్బోధకుడన్నారు. వేదాలలో యేసు ఉన్నాడంటాడు. వేదాలను చదమంటాడు. అందున్న దేవున్నే ప్రకటిస్తానంటాడు. లేకుంటే గుండు కొట్టించుకొని సున్నబొట్లుతో గాడిదపై ఊరేగుతానంటాడు. అని పి.డి.యస్ రావు అన్నారు. ఈ 'వెర్రిఫీరు' ఓఫీరు బైబిల్లో యేసుని ప్రకటించడా అన్నారు పి.డి.యస్.రావు. డబ్బులు దేవుడిస్తే 'వేదాలు' దేశంలోనున్న ప్రతి ఇంటికి పంచుతానంటాడు, బైబిలు పక్కన బెట్టేసాడు. ఇతడికి బైబిలు రాదంటూ తీవ్ర విమర్శలున్నాయా సిడిలో అని తెలుస్తోంది.

అలాగే ముస్లిం బోధకునితో మాట్లాడి ఒప్పించలేక అబ్రహామును ముస్లిం అన్నాడు. యేసుకూడా ముస్లిమేనని ఒప్పుకున్నాడు. తుదకు తానూ ముస్లింనేనని ఒప్పుకున్న 'వెర్రిఫీరు' ఓఫీరు ఓ దుర్బోధకుడన్నారు. క్రైస్తవులను కూడా ఆఖరుకి ముస్లింలేనని 'వెర్రిఫీరు' ఒప్పుకున్నాడన్నారు. క్రైస్తవులకు, ముస్లింలకు గల బేధాన్ని గమనించని వాడు ఎట్టి బోధకుడోనన్నది అందరూ ఎరగాలన్నట్లే పి.డి.యస్. వివరణ సాగిందా సిడిలోనని కాపర్లు చెప్పుకుంటున్నారు.

అబ్రహాము హెబ్రీయుడని బైబిలు చెబుతుంటే, ఇతగాడు వారిని ఆకట్టుకొనేందుకు, తన చాతకాని తనాన్ని నిరూపించుకునేందుకు ముస్లిని చేయుటను తప్పుబట్టారు. ముస్లిం అంటే దేవునికి విధేయుడన్నది ఓఫీరు వాదనని ఆయన వర్గం వారంటున్నారు. లోకంలో క్రైస్తవులు, ముస్లింలు అన్నవారు రెండు వేరువేరు జనాంగాలు. అందెట్టిసందేహం లేదు. క్రైస్తవులను ముస్లింలనుట అలాగే ముస్లింలను క్రైస్తవులనుట ఎంతమాత్రము తగదన్న అభిప్రాయాలు కాపర్లు వెలిబుచ్చుతున్నారు. ఏదేమైనా ముస్లిం బోధకుడు ఓఫీరును ఓడించి నమాజ్ చేయుటకు ఆహ్వానించుట సిడిలో కన్పిస్తుందంటున్నారు. అలాగే ఖురాన్‌ను 'గ్లోరియస్' అని 'హోలీ' అని ఓఫీర్ చెప్పుటను బట్టి క్రైస్తవులందరూ బైబిల్‌ను విడిచి ఖురాన్ చదవాలా? చర్చిలకెళ్లక్కర లేదా? అని ఎద్దేవా చేసారు పి.డి.యస్.రావు. ఇలా అనేక అంశాల్లో ఓఫీర్‌ను విమర్శిస్తూ పి.డి.యస్.రావు వివరించారు. చూద్దాం జరగబోయేదేంటో అని అనేకులు ఆసక్తి కలిగున్నారు. ఇట్టి వాదోపవాదాలు, క్రైస్తవ, ముస్లింల డిబేట్‌లు వాటివల్ల జరిగిన సంగతులు, ఆయా బోధకుల బోధనా వివరణలు, వారి సాక్ష్యాలు 'క్రైస్తవనాడు' కు ఇస్తామన్న వారూ ఉన్నారు. తదుపరి సంచికల్లో వాటిని ఒక్కొక్కటిగా ప్రచురిస్తాం. పాఠకులు 'సర్వసత్యమేంటో' ఎరగాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. అందుకు లేఖనాల్లో మా అన్వేషణ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. మిగతా వచ్చే సంచికల్లో... చదవండి, నిజానిజాలు, సత్యాసత్యాలు ఎరగండి. ఘనమైన బోధకులనిపించుకుంటున్న అనేకులు ఎన్నో దుర్బోధలు తమ రచనల్లో, తమ బోధల్లో చేసారు. ప్రతిదాన్ని క్రైస్తవనాడు లేఖనానుసారంగా వివరిస్తుంది.




నేటి బోధకులెందరో TVలో బోధిస్తూ ఇతరులకు చెబుతున్నామన్న భ్రమలో ఉన్నారు. ఆ బోధ సువార్తనుకుంటున్నారు. TVల్లో చెప్పేది సువార్త ఎంత మాత్రమూ కాదు. అది వేలాది రూపాయలు వెచ్చించుట, దేవుడిచ్చిన సమయాన్ని కూడా దుర్వినియోగపరచుట.

క్రైస్తవ బోధకులు చెబుతున్నది అన్యులెందుకు చూస్తారు? సాధారణంగా అనేక చోట్ల క్రైస్తవులే చూడట్లేదు. సీరియల్స్, వార్తలు చూస్తుంటారెక్కువగా. ఆ సమయాన సేవకులు వస్తే వెంటనే ఛానల్ మార్చి తామో భక్తులమన్నట్లు భ్రమింపజేస్తారు. లేదా TVని ఆపుచేస్తారు. ఎప్పుడోకాని చూడమన్నట్లు. ఇది ఎందరో సేవకులకు అనుభవమే.

అన్యులకు సంబంధించిన బోధలు, పండుగల దృశ్యాలు క్రైస్తవులు చూస్తున్నారా? చూడనే చూడరని కాపర్లే అంటున్నారు. మరి అటువంటప్పుడు వారు క్రైస్తవబోధలు ఎందుకు చూస్తారు. ఎక్కడైనా ఎవరో అలా చూస్తే చూడొచ్చు గాక. అందుకు అంతసొమ్ము, సమయం వెచ్చించుట అవసరమా? అవసరం లేదు. ఒక్క ఎపిసోడ్ సొమ్ముతో ఓ గ్రామంలో సువార్త జరపొచ్చు. ప్రభువు చేయమన్నది అదే. మనం 'వెళ్లి' చేయాలి.

అలాగే క్రైస్తవ సభలూ సూవార్తలు కావు. సభలకు వచ్చేది క్రైస్తవులే. వెళ్లి చేసేదే సువార్త. వస్తే చెప్పేది బోధ.. తద్వారా క్రైస్తవులను వాక్యంలో బలపరచుట. ఇతరులకు ప్రకటించేదే సువార్తన్నది అందరూ ఎరిగేది ఎప్పుడో? విశ్వాసులు, బోధకులు, కాపర్లు దాన్ని అమలుపర్చేది ఇంకెన్నడో?

ఎక్కడో అరకొరగా సువార్తలు చేయువారుండబట్టే ఈ మాత్రమైనా క్రైస్తవ్యం విస్తరిస్తుంది. TV బోధలకే అధిక ప్రాధాన్యతనిస్తూ తమ సోకులు, దర్పాలు కనబర్చు బుద్ధిహీనులున్నంతవరకూ సువార్తలు విస్తారంగా జరగవన్నది అనేకమంది విశ్వాసుల అభిప్రాయం. ఆ అరకొర సేవకులే సువార్తకు తమ జీవితాల్లో ప్రాధాన్యత నిస్తున్నారు. వారికి మా వందనాలు చెప్పండి బ్రదర్ అంటూ రాష్ట్రంలో అనేకప్రాంతాల వారు మాకు చెబుతుంటారు. వారి మాటల్లో నున్న ఆవేదనే ఈ శీర్షిక.

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

**గమనిక**
(6x15 cm మధ్యపేజీల్లో)
క్రైస్తవనాడులో ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యావన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES

SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5  సంచిక : 23  16-31 జూలై 2011

★ ★ ★

# నిత్యకృత్యం

ప్రతివారి జీవితాన నిత్యకృత్యంగా ఏదో ఓ పని ఉండకమానదు. దాన్ని చేయకా మానరు. అది భక్తి కోసమైనా లేక భుక్తి కోసమైనా కావొచ్చు. దేనికోసమైనా నిత్యకృత్యంగా చేసేదాంట్లో ఎంతో నిజాయితీ చూపాలి. నిబద్ధత కలిగుండాలి. లేకుంటే రాణించదు. ఎవరైనా తాము నిత్యకృత్యంగా చేసేదాంట్లో నిజాయితీ,నిబద్ధతల్లేకుంటే అంతకంతకూ తమ ఉనికిని కోల్పోతారు. ఉంటే దినదిన ప్రవర్ధమానులగుట ఖాయం. భుక్తి కోసం చేసే నిత్యకృత్యాలు తామున్నప్రాంతంలోనే తమకు ఓ మంచి గుర్తింపు నివ్వొచ్చు... లేదా మరిన్ని ప్రాంతాల్లోనూ గుర్తింపు నివ్వచ్చు. అదే తమ చుట్టూ ఉన్న 'ప్రజలకోసం' తమకున్న పరిధిలోనే ఉపకారులుగా ఉండుట కూడా నిత్యకృత్యాల్లో ఒకటిగా చేసుకొన్నవారు అంతకంతకూ ప్రాంతాలను దాటే కీర్తిని పొందుతారు. ఆధ్యాత్మికంగానైతే దైవచింతనే నిత్యకృత్యంగా గలవారికి తమ బ్రతుకులో సమాధానం ఉంటుంది. అందర్నీ సమభావంతో చూచుట అలవాటై తుదకు తమకున్నదేదైనా దైవ ప్రాసాదితమైనదని, దానిపై సర్వులకూ హక్కున్నదన్న 'నిత్యసత్యాన్ని' గుర్తించగలుగుతారు. తద్వారా తమకున్నదాన్ని, సమకూడుతున్న దాన్ని తమ కోసంగాక ప్రాంతాల పరిధులను దాటే విధంగా వాడుట నిత్యకృత్యంగా చేసుకుంటారు. తద్వారా తమ సేవా తత్పరత లోకానికి చూపుతారు. తోటి వారందరికి సహకారులై విశ్వవ్యాప్త కీర్తి పొందుతారు. 'అందరికి' మార్గదర్శులౌతారు. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను లోకానికి స్పష్టంగా చూపగలరు. అదే ఆస్తులు పోగేసుకొనుట నిత్యకృత్యంగా చేసుకుంటున్న వారు దైవత్వాన్నే కాదుగాని కడకు మానవత్వాన్ని కూడా తమ బతుకుల్లో చూపలేరు. తర్వాతి వారికి ఆశాంతినే మిగిల్చిపోతారన్నది నగ్నసత్యం. ఉన్నంతలోనే చుట్టూ ఉన్న అక్కరగలవారికి సహకరించుట 'నిత్యకృత్యంగా' తమ బతుకుల్లో చూపేవారే ధన్యులు, దేవునికిష్టులు.

**★ ఒక్కొక్క మనుష్యుడు తన వివేకముకొలది పొగడబడును**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 86

| బైబిల్ | × | సైన్స్ |
| --- | --- | --- |
| దేవుని మాట | | శాస్త్రజ్ఞుల మాట |



- వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

మనిషి దేవుని స్వరూపమని మునుపటి వివరణల్లో తెలుసుకున్నాం. దేవుని స్వరూపం, ఆలోచనా విధానం మనుష్యులు మాత్రమే కలిగున్నారని గ్రహించగలిగాం. అందుచేతనే మానవ విజ్ఞానం నేడు అనేక ఆవిష్కరణలకు నాంది పలికిందనీ గుర్తించాం. దేవుడు ఏం చేసినా విఫలం చెందదని మనకు తెలుసు. మనుష్యులు చేసిన వాటిలో అనేకం ఎందుకు విఫలమవుతున్నాయి? చాలా ఆవిష్కరణలు దారుణంగా విఫలమౌతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకొనే ముందు.. మనిషి విఫలమవటం ఎక్కడనుండి జరిగింది? దానివల్ల మనుష్యులకు ఏర్పడిన దుస్థితి ఏంటి? ఇలా ఆలోచించుకుంటూపోతే ఏన్నో ప్రశ్నలు కలుగుతాయి. వీటన్నింటికి జవాబు చెప్పగల ఏకైక నిఘంటువు వెరసి దేవుని గ్రంథముగా పిలువబడుతున్న బైబిలు ఒక్కటేనన్నది నా ప్రగాఢ నామ్మకం.

మిమ్ముైను కూడా ఊరకనే నమ్మించుటలేదు సుమా! ఆధారాలు ఇస్తాను. పై ప్రశ్నలకు సమాధానం బైబిలు ద్వారానే ఇస్తాను. ఇక చదవండి...

మనం ఏవైనా వస్తువులకు పేర్లు పెట్టాలంటే చకచక పెట్టేస్తాం. కాని కొన్నింటికి పేర్లుపెట్టిన తరువాత కొంత సమయానికి తగ్గుతాం. మరింకొంత సమయానికి బాగా తగ్గిపోతాం. మొదట ఉన్నంత ఉత్సాహం రానురాను తగ్గిపోతుంటుంది. ఇంకొంతసేపటికి ఏ పేర్లు పెట్టాలాని ఆలోచిస్త అగిపోతాం. ఇది సర్వసాధారణం. అందరి విషయంలో జరిగేదే. మరి ఈ ప్రపంచంలో ఉన్న ప్రతి జంతువుకు, పక్షులకు, పశువులకు పేర్లు పెట్టింది ఎవరో తెలుసా.. మనిషేనండి. భూమ్మీద అనేక జాతులు ఉన్నాయి. నేడు కొన్ని జాతులు అంతరించిపోతున్నాయిగాని సృష్టి ఆరంభంలోనైతే మనకు తెలియనివి అనేక జాతులకు మనిషి పేర్లు ఎలా పెట్టి ఉంటాడు? ఒకసారి బైబిల్లో చూడండి...

**★ జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరుపెట్టెనో ఆ పేరు దానికి కలిగెను. అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశపక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను.**

చూచారుగా! ఆదాము ఒక మానవరూపంలో ఉన్నవాడే. గాని భూమ్మీద జీవమున్న ప్రతి దానికి పేర్లు పెట్టినట్లు మనం చూస్తున్నాం. ఇది ఆశ్చర్యమే కలిగిస్తుంది. ఎందుకంటే ఈ భూమ్మీద ఉన్న కొన్ని జాతుల పేర్లు మనకు తెలియనేతెలియవు. అప్పుడప్పుడు శాస్త్రవేత్తలు కనిపెట్టి దాని ప్రాముఖ్యతను గూర్చి చెప్పగా వింటున్నాం, చూస్తున్నాం. ఒక మనిషి భూమ్మీద ఉన్న అన్నింటికి పేర్లు పెట్టినప్పుడు విఫలం కాలేదుగాని అదే మనిషి దేవుని ఆజ్ఞను నెరవేర్చుటలో విఫలమయ్యాడన్నది శోచనీయం. చూచారు గదా దేవునిలో ఉన్నంతవరకు అత్యద్భుతాలు చేసిన మనిషి దేవుని మాటను ఎప్పుడైతే వినలేదో వెంటనే శాపానికి గురియైనాడు. అది కూడా చూడండి...

**★ నీవు నీ భార్యమాట విని - తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు.**

చూచారు గదా! మనిషి దేవుని మాట ఎప్పుడైతే అనుసరించలేదో విఫలమవుట ప్రారంభించాడు. అప్పటినుండి నేటి వరకు మనిషి అనేక విషయాల్లో విఫలమవుతూనే ఉన్నాడు. భవిష్యత్తులో కూడా అనేకవిషయాల్లో విఫలం కాకమానడు. ఎందుకంటే మనిషి తన జీవితకాలమంతా దేవుని మాట 'విని' జీవిస్తాడన్నది అనుమానమే. అలా జీవించనప్పుడే విఫలమవుట ఖాయం. అందుకే మనం చిన్న చిన్న విషయాల్లోనే కాదు గాని పెద్ద పెద్ద విషయాల్లో కూడా విఫలమవకుండా ఉండాలంటే ఒకే ఒక్క మార్గం... దేవుని మాటను 'విని' అనుసరించడమే. వినడమంటే బైబిల్లో చదివి గ్రహించడమే. ఆయన మాటలను అనుసరిస్తూ ముందుకు సాగితే విజయాలు మనవెంటే వస్తాయి. ఎందుకంటే దేవుడు ఓటమి ఎరుగని వాడు ఆయన చేతుల్లో మనం ఉంటే మనకు కూడా ఓటమి అనేదే ఉండదు. రాదుకూడా!

ప్రపంచంలో ఆత్మహత్యలు చేసుకున్నవారిలో అత్యధిక శాతం వారు

యువ్వనస్తులే!

ఆగష్టు ప్రత్యేక సంచికలో..  అందుక్కారణం...?!  చదవండి.. ఆలోచించండి..

**దేవుని వాక్యాన్ని బట్టి ముందు నిన్ను నీవు మార్చుకో... అప్పుడు సువార్త ఇతరులకు ప్రకటించు... ఎందరు మార్పు చెందుతారో చూడు. - బ్రదర్ వైకెయార్**

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C  Current Account No. : 13 96 111 00 00 00 52  Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మొసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్ : 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## ఆల్‌క్రిస్టియన్ రైట్సు అంటే అర్థం



పాస్టర్ కె. సుందర్ రాజు

**ఈ దేశములో క్రైస్తవులు అంటే అనేకులు ఏమనుకుంటున్నారంటే**

1. క్రైస్తవులు ఈ దేశముతో సంబందాలు లేనివారని విదేశీయులని

2. వారు వెలివేయబడిన వారని వీరికి భారతదేశ పౌరసత్వము ఉన్నా ఏ గవర్నమెంటు రాయితీలు చెందనివ్వకూడదని

3. ఆ దేవుడు అంటరాని వారికి మాత్రమే దేవుడని ఎవరైనా అగ్ర కులస్తులు ఆ దేవుని నమ్మితే వారిని వెలివేస్తారు. అంటరానివారిగా లిఖిస్తారు.

4. ఏ రెవిన్యూ కార్యాలయానికి వెళ్ళి కులధ్రువీకరణ పత్రం అడిగితే బి.సి.– సి లుగా మార్చి వేయడం. యస్.సి. ధ్రువీకరణ పత్రం లేకుండా రాకుండా చేయడం.

5. ఈ సత్యవాక్యము ఎక్కడ నోరు విప్పి సాక్ష్యమిచ్చినా ఇంగ్లీషు దేవుడు విదేశీ దేవుడని ముద్ర వేసి ఆ భక్తులను హతమార్చడము.

6. ఎక్కడ క్రీస్తు ఆలయ నిర్మాణము జరిగినా అది జరగకూడదని నిర్భందన

7. క్రైస్తవులంటే పూర్తిగా ఈ దేశముతో చట్ట సంబంధాలో తెగిపోయిన వారని మన పరిపాలకుల నుండి సాధారణమైన వ్యక్తులు భావిస్తున్నారు.

అందుకు పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్తుంది? భారత రాజ్యాంగం ఏమి చేస్తుంది? క్రింది భాగాలను జాగ్రత్తగా లోతుగా గమనించ వలసినదిగా హృదయపూర్వకముగా దేవుని పేరిట మీకు విన్నవించు కొనుచున్నాము. ప్రియ దైవజనాంగమా ఆలకించమనవి.

దైవాజనాంగము అష్టకష్టాలపాలైన విధానము వారికి జరిగిన ఆర్థిక, ఆత్మీయ నష్టము ఒక నాటిది కాదు.  ఏకంగా 60 సంవత్సరంల నాటిది.

60 సంవత్సరాలలో నేటికీ చనిపోతే పాతి పెట్టడానికి కనీసము 6 అడుగుల స్థలము ఏ ప్రభుత్వ పరిపాలకులు ఇచ్చిన పాపానా పోలేదు. క్రైస్తవ భూస్తాపన అంటే ఎంత విలువైనదో ఈ వచనం చూడండి. ప్రసంగి 6:3 క్రైస్తవునిగా తగిన రీతిన సమాధి చేయకపోతే మనగతి కంటే తల్లి గర్భములో పడిపోయిన పిండము గతి మేలని ప్రసంగీ వివరించు చున్నాడు. నేటికీ తెల్లదొరలు ద్వారా కేటాయించబడిన సమాధుల స్థలము తప్ప ఏ పరిపాలకుడూ 6 అడుగుల స్థలము ఇవ్వ మనస్సు రాలేదు. ఓటు కోసము మన చుట్టూ తిరిగి సీటులో కూర్చున్న తరువాత విషయములన్నింటికీ మీకు జవాబు దొరకాలంటే మీరు లోతుగా దేవుని వాక్యమును గమనించాలి. భారతదేశ రాజ్యాంగము కొంతైనా మీకు తెలిసి వుండాలి. మనము సత్య సువార్త ప్రకటించాలన్నా, సత్యవంతుడైన దేవునికి సాక్షులై జీవించాలన్నా మనకు ఈ లోకములో కొంత స్వేచ్ఛ అవసరము. స్వేచ్ఛ లేకుండా ఏ పని చేయలేము. మనము చేయు భక్తికి ముందు భుక్తి కూడా అవసరము అని మనము గ్రహించాలి. భక్తి, భుక్తి తరువాత మనకు భద్రత కూడా ఎంతో అవసరము అని గ్రహించాలి. కనుక గత కాలములో భారతదేశములో క్రైస్తవ్యము ఎంతో విస్తరించి ఉండాల్సి యుండగా శత్రువు అన్ని కోణాలలో క్రైస్తవ్యానికి కొంత నష్టము కల్గిస్తూనే వచ్చాడు. ప్రస్తుత కాలమందు మనమేమి చెయ్యాలి! ఏమి చేస్తే ముందుకు సాగుతాము? 6 అడుగుల స్థలము 60 సం.లలో సంపాదించుకోలేక పోయామంటే రాబోవు కాలములో సువార్త పూర్తిగా ప్రకటించగలమా! నేడు మన దేవునికి సాక్షార్థమైన సువార్తకు ఎంత ఆటంకము కలుగుచున్నదో మీకు తెలుసా? 2008 వ సం.లో 746, 747 అను జి.వో.ను ప్రస్తుత ప్రభుత్వము జారీచేసిన తరువాత అనేక మంది దైవ సేవకులను గాయపరుస్తూ సువార్తికులను కొట్టి రక్తపు గాయాలు చేస్తున్నారు. మీకు ఈ విషయము బాధ అనిపించటం లేదా? దీని పరిష్కారానికి ఎప్పుడైనా ప్రయత్నము చేసారా ఇది దైవ సేవకుల పోరాటమని గ్రహించారా! ఏది ఏమైనప్పటికీ కడవరి కాలములో క్రైస్తవ భక్తులు ఒక ఆధ్యాత్మిక పోరాటము చేయకపోతే రాబోయే కాలములో దేవుని సువార్త పూర్తిగా బంధించబడే ప్రమాదము మనముందు వున్నదని దైవ ప్రజలందరూ గ్రహించాలి. ప్రభుత్వ యంత్రాంగము క్రైస్తవుల పట్ల చూపుతున్న వివక్షతను ప్రజల దృష్టికి తీసుకవెళ్లి ప్రభుత్వ పరిపాలకుల నుండి క్రైస్తవ్యానికి తగు న్యాయము జరుగునట్లు మౌనపోరాటాన్ని దైవీకంగా కొనసాగించాలి. మనదేశంలో క్రైస్తవ సమాధులలో 90% వరకు సమాధులపై 'మంచిపోరాటము పోరాడితిని నీ పరుగును కడ ముట్టించితిని' అనే మాట రాసి వుంటుంది. పోరాటము అంటే అర్థం ఏమిటో తెలియని వారి సమాధులపైన కూడా ఆయా ప్రాంతాలలో ఈ మాట మీరు చూస్తూ వుంటారు. నేను కూడా చూశాను. వాక్యమే చదవక దేవుని సన్నిధి ఎరుగక నిత్యం సారాయి తాగి చనిపోయిన ఒక పెద్ద మనిషిని నేను ఎరుగుదును. ఆయన సమాధిపైన కూడా ఈ పోరాట వచనము రాసి వున్నది. ఈ మాట విని మీరు నవ్వుతున్నారేమో గాని నేనైతే మిక్కిలి దు:ఖించాను. ప్రియులారా! ఆ మాట ముద్రించినదే, సేవకుని సాక్ష్యం ఇక్కడ గమనించండి. 2 కొరింథి 11:23-28 వరకు చదివి కన్నీళ్లతో నేను పోరాడుచూ మీకు ఈ ఉత్తరం రాస్తున్నాను. ఈ పోరాటమునకు నాతో పాటు మిమ్ములను పురిగొల్పుచున్నాను. పోరాటము కావలసిన అర్హతలు మనదేశంలో హక్కుగా కలిగివున్నారు. అన్ని కోణములలో అన్ని కార్యాలను యదేచ్ఛగాను, స్వేచ్ఛగాను జీవితం గడపటానికి భారత రాజ్యాంగం మనకు హక్కులు, అధికారాలు కలుగజేసినది. ఈ రెండు సంవత్సరాలుగా ఆ హక్కులు, అధికారాలు తెలియక కొందరు బాధపడుతుంటే తెలిసి కొందరు బాధ్యత లేనట్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. కనుక క్రైస్తవ్యాన్ని గురించి, మత పరమైన విషయాలు గురించి రాజ్యాంగం ఏమి చెప్పింది? మనమేమి అనుభవిస్తున్నాము? అసలు రాజ్యాంగము అంటే ఏమిటి? అని గ్రహించటానికి కొన్ని ప్రాముఖ్యమైన విషయాలను వివరిస్తున్నాము. లోతుగా పరిశీలన చేయండి. ఈ పుస్తకము అధ్యయనం చేసిన తర్వాత మీరు ఎందరిని బాగు చేస్తారో! ఎందరు మీ వలన మేలు పొందుతారో! మీకే తెలుస్తుంది. కొన్ని రోజులకు మన ప్రభువైన దేవుడు మిమ్ములను ఒక బలమైన సాధనంగా తయారు చేయకపోతే, మీ సంతోషం గొప్పది కాకపోతే ఇది దైవ దర్శనం కాదని మీకు మీరే తెలుసుకుంటారు.




**జూలై 16**

❖ క్రీ.శ.1972లో తొలిమహిళా ఐ.పి.ఎస్. అధికారిగా కిరణ్‌బేడీ నియామకం అయ్యారు.

**జూలై 17**

❖ క్రీ.శ.1996లో మద్రాసు పేరును 'చెన్నై'గా మారుస్తున్నట్టు నాటి తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించారు.

**జూలై 18**

❖ క్రీ.శ.1980లో మద్రాసు దూరదర్శన్ కేంద్రం మధ్యాహ్నం పూట ఓ గంట పాటు రంగుల్లో టీవీప్రసారాలను అందించడం మొదలుపెట్టింది. కొన్నాళ్లపాటు ఈ ప్రసారాలు మద్రాసు, ఢిల్లీ దూరదర్శన్ కేంద్రాలకే పరిమితమయ్యాయి. క్రమంగా అన్ని నగరాలకూ విస్తరించాయి.

**జూలై 19**

❖ క్రీ.శ. 1969లో భారతప్రభుత్వం 14 బ్యాంకులను జాతీయం చేసింది.

**జూలై 21**

❖ క్రీ.పూ. 356లో ప్రాచీన ఏడు వింతల్లో ఒకటైన 'టెంపుల్ ఆఫ్ ఆర్టెమిస్'ను హీరోస్ట్రేటస్ అనే యువకుడు తగలబెట్టాడు. ఎలాగైనా సరే తన పేరు చరిత్రలో నిలిచిపోవాలన్న తపనతో అతడు ఈ ఘోరానికి ఒడిగట్టాడు.

❖ క్రీ.శ. 1960లో సిరిమావో బండారునాయకె శ్రీలంక ప్రధాని పదవి చేపట్టారు. ప్రపంచంలో ప్రధాని పదవి చేపట్టిన తొలి మహిళ ఆమె.

**జూలై 22**

❖  50వేలకు పైగా సైన్యంతో 1676లో దక్షిణ దిగ్విజయయాత్ర ప్రారంభించిన ఛత్రపతి శివాజీ అనేక రాజ్యాలను జయిస్తూ 1678 జూలై 22న తమిళనాడులోని వెల్లూరుకోటపై విజయ కేతనం ఎగురవేశాడు.

**జూలై 23**

❖ క్రీ.శ. 1906లో చంద్రశేఖర్ ఆజాద్ జననం.

❖ క్రీ.శ. 1929లో ఇటలీలోని ఫాసిస్టు నియంత ప్రభుత్వం విదేశీపదాలపై నిషేధం విధించింది. అన్యభాషా పదాలు ఉచ్చరించేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించింది.

**జూలై 24**

❖ క్రీ.శ. 1935లో చిన్నపిల్లల రైలును ప్రపంచంలో తొలిసారి రష్యాలో ప్రవేశపెట్టారు.

❖ క్రీ.శ. 1911లో ఇన్‌కా నాగరికత కాలంనాటి 'మాచుపిచ్చు' (పెరూ) నగరాన్ని అమెరికన్ పురాతత్వ శాస్త్రవేత్త హిరామ్ బింగ్‌హామ్ కనుగొన్నాడు.

**జూలై 25**

❖ క్రీ.శ. 1978లో ప్రపంచంలో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ జననం(ఇంగ్లాండులో).

❖ క్రీ.శ. 1984లో రష్యన్ వ్యోమగామి స్వెత్లానా సవిత్స్కాయ స్పేస్‌వాక్ చేసిన మొదటి మహిళగా చరిత్రకెక్కింది.

**జూలై 26**

❖ క్రీ.శ. 2000లో 14ఏళ్లలోపు పిల్లలను ప్రభుత్వోద్యోగులు ఇంటిపనికి పెట్టుకోకూడదని, అలా చేసిన వారిపై కఠినచర్యలు తప్పవనీ కేంద్రం ప్రకటించింది.

**జూలై 28**

❖ క్రీ.శ. 1921లో విదేశీవస్త్రాల్ని బహిష్కరించాలని అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ తీర్మానించింది

**జూలై 29**

❖ క్రీ.శ. 2005లో 'ఎరిస్' అనే (పదో) గ్రహాన్ని కనుగొన్నట్టు ఖగోళశాస్త్రజ్ఞులు ప్రకటించారు.

**జూలై 31**

❖ క్రీ.శ. 1976లో అంగారక గ్రహం నుంచి వైకింగ్-1 రోదసినౌక పంపిన 'ఫేస్ ఆన్ మార్స్' ఫొటోను నాసా ప్రపంచానికి ప్రదర్శించింది.

**బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.**

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# శరీరధారి దేవుడా..!?

❑ ఆస్తులు పోగేసుకున్న వారు ఆధ్యాత్మిక నాయకులా? ❑ విలాసవంతమైన భవన సముదాయాలున్న వారు దైవాంశ సంభూతులా? ❑ చుట్టూ భజన పరులను ఏర్పరచుకున్న వారు దేవుని గూర్చి ఏం చెబుతారు? ఎలా చెబుతారు? ❑ భక్తి ముసుగులో వేలాది కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుంటే 'దేవుడు' చూస్తూ ఎలా ఊరకుంటున్నారు?

లోకంలో ఆధ్యాత్మిక నాయకులెందరో! ఆ లెక్కకు అంతేలేదు. అందులో అనేకులు లోకుల దృష్టిలో దేవుళ్లుగా దేవతలుగా చలామణి అయిపోతున్నారు. అట్టివారిలో అనేకులపై కుప్పలుతెప్పలుగా విమర్శలు వస్తున్నాయి. ఆ నాయకునిలో వాటిపై కొందరు స్పందిస్తే మరి కొందరు తమకేంపట్టనట్లు ఉండిపోతుంటారు. విమర్శలు వచ్చినప్పుడు వివరణ ఇచ్చుట విజ్ఞుల లక్షణం. కొన్ని చోట్ల అట్టి నాయకుల భక్తాగ్రేశ్వరులు విమర్శించినవారిపై దండయాత్రలు గావిస్తుంటారు. దీన్ని ఆ నాయకులూ ఖండించరు. తద్వారా ప్రజల్లో మరనేక ప్రశ్నలు రేగుతుంటాయి. జవాబు చెప్పేవారే అరుదు. ఆధ్యాత్మిక నాయకులన్నవారు ఎలా ఉండాలి? ఎలా ఉంటే వారు ఆధ్యాత్మిక నాయకులుగా గుర్తించబడగలరు? లోకులు వారినెలా గౌరవిస్తారు? ఆ గౌరవం శాశ్వతంగా ఉండాలా? వద్దా? ఇత్యాది వివరణల సమాహారమే ఇప్పుడు మీరు చదువబోయేది.

అన్యాయాన్ని, అక్రమాల్ని, మోసాల్ని దేవుడు చూస్తూ ఊరుకోరన్నది భక్తుల నమ్మకం. అవును, అది నిజం. లోకంలో దేవుని చట్టం మాత్రమే సంపూర్తిగా అమలౌతుందన్నది జరిగిన, జరుగుతున్న విషయాలను పరిశీలనగా చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఎక్కడిదాకో అవసరం లేదు గాని మన ఊరు.. మన ప్రాంతం.. మన రాష్ట్రం.. మన దేశం వరకు గమనిస్తే చాలు. దేవుని చట్టం సక్రమంగా అమలు జరుగుతోందని గమనించగలం. మనం వద్దన్నా దైవచిత్తానుసారంగా ఈ లోకం పయనిస్తుంది.

దేవుని చట్టం అమలౌతుంటే ఇన్ని అన్యాయాలు, అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి? దేవుడెందుకు అడ్డుకోలేకున్నాడని చాలామంది సామాన్యంగా అడుగుతుంటారు. దేవుడెప్పుడూ చూస్తూ ఊరుకోరు. లోకంలోనున్న వారందరూ ఆయన పిల్లలే. పిల్లలు, పెద్దల్లో కొందరు తప్పులు చేస్తున్నారు. మరికొందరు హత్యలే చేస్తున్నారు. అయినంత మాత్రాన వారిని చంపేస్తున్నామా? లేదు కదా! హత్య చేసిన పిల్లవాని తల్లిదండ్రులు ఏమాత్రం సంకోచించకుండా తమ బిడ్డ అలాంటివాడు కాదంటున్నారు. విడిచిపెట్టాలంటూ వేడుకొనుట మనం చూస్తున్నాం. తప్పుచేసిన పిల్లవాని తలిదండ్రులకే తమ బిడ్డపై అంతప్రేముంటే, దేవునికి మనపై మరింత ప్రేముండదా? తప్పక ఉంటుంది. అందువల్లే ఆయన మనయెడల 'దీర్ఘశాంతము' చూపుతున్నారని బైబిల్ భరోసా ఇస్తుంది. చెడ్డవారు చనిపోవడం దేవునికిష్టంలేదు. వారు మారాలన్నదే దేవుని కోరిక. ఆయన 'దీర్ఘశాంతము' తప్పుచేసినవారి మార్పుకు ఆయనిచ్చు సమయం. దేవుడు దీర్ఘశాంతుడే గాని 'శాశ్వతశాంతుడు' కాదన్నది గమనార్హం. అందువల్లే మార్పుచెంది సమాజానికి మేలు చేయని దుర్మార్గులెందరో దుర్మార్గంగానే కాల గర్భంలో కలిసిపోయారు. వారి దుర్మార్గమే వారిని పొట్టనబెట్టుకుంది. **అది దేవుని చట్టం**. దానికి ఎవరూ అతీతులు కారు.. కాలేరు.

దేవుని చట్టం అంతగా అమలౌతున్న ఈ లోకంలో ఏకంగా దేవుని పేరటే మోసాలు చేస్తే చూస్తూ ఎలా ఊరకుంటారు? ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరకునే దేవుడు కారాయన. దేవుని పేరట మోసాలు చేయువారు సమాజానికి కీడుగా ఉండలేరు. కొంతలో కొంతైనా సమాజ శ్రేయస్సుకు పాటు పడతారు.

(వచ్చే సంచికలో..)

# ఆచార్య ఆరార్కే తో 25 సంవత్సరాలు...



నిద్రలో ఆచార్య ఆరార్కే. ప్రక్కన కూర్చున్నవారు కోడలు నీరజ, కుమారుడు పృథ్వీరాజ్ తదితరులు

దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారి కుమారుడు రాయసం పృథ్వీరాజు గారితో వివాహమైన దగ్గరనుంచి గత 25 సంవత్సరాలుగా మామయ్య గారి ద్వారా అనేక దైవిక సంబంధమైన విషయాలు తెలుసుకుంటూ ఉండేదానిని. యేసుని సొంత స్నేహితుడిగా భావిస్తూ మూర్తి గారు 55 సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా దేవుని సేవ చేసారు. క్రైస్తవ్యం అనేది ఒక మతం కాదని, మనిషి మనిషిగా జీవించడానికి ఉన్న ఏకైక మార్గమని మామయ్య గారు ఎప్పుడూ చెప్తూ ఉండేవారు. సులభ శైలిలో చిన్న పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎవరైనా సరే అర్థం చేసుకునే రీతిలో ఆయన బోధలు ఉండేవి. రేడియోలో, టీవీలో ఆదికాండం నుంచి ప్రకటన గ్రంథం వరకు ప్రతి ఒక్క వచనాన్ని విడమర్చి చెప్పిన వ్యక్తి. ఆయన తన జీవితంలో ఎంతో నిరాడంబరంగా ఉంటూ అనేక మంది ప్రజలు యేసు వైపు తమ జీవితాలని మలచుకునేలా చేసారు. అనేక కుటుంబాలలో తన సలహాల ద్వారా బోధల ద్వారా శాంతి సమాధాన సంతోషాలని కలుగచేసారు. ఎప్పుడు చూసినా బైబిలు వాక్యాలు రాసుకుంటూ, వాటిని చదువుకుంటూ ఉండేవారు. ఇంట్లో ఉన్నా, బయటకి వెళ్ళినా తను మాట్టాడే మాటలన్నీ యేసు గురించే ఉండేవి. తను ఎక్కడ ఉంటే అక్కడ తన చుట్టు ప్రక్కల వారిని సంతోషంగా ఉండేలా చేసేవారు. తన పరిచర్యకి ప్రతిఫలంగా ట్రాన్స్ వరల్డ్ రేడియో వారు మమయ్యగారిని సన్మానించి THE WHOLE WORD TO THE WHOLE WORLD చెప్పిన ఏకైక వ్యక్తి అని ప్రశంసించారు. ఆయన చివరి దినాలలో ఆ ప్రశంస తనకి ఎంతో తృప్తిని ఇచ్చింది అని అంటూ ఉండేవారు. గత సంవత్సరం నుంచి అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఎప్పుడు బాధ పడేవారు కాదు. ఈ సమయాన్ని దేవుడు తాను కుటుంబంతో గడపడానికి ఇచ్చిన సమయమని భావించారు. ఈ సంవత్సరం అంతా అయన దగ్గర నేను ఎన్నో బైబిలు సంబంధ విషయాలను, మర్మాలను నేర్చుకున్నాను. ఈ సంవత్సరం మార్చి 5వ తారీఖున తన సొంత గ్రామం గోవిందపురంలో నిర్మించిన మందిర ప్రతిష్ట కార్యక్రమానికి ఎంతో ప్రయాసపడి వెళ్లారు. అదే సేవలో ఆయన చేసిన చివరి ప్రసంగం. తను చెప్పిన ప్రతి మాట ఒక ఆణిముత్యం. ఆయన ఒక మంచి COUNSELOR. ఎంతో మందికి COUNSEL చేసి ప్రార్థన పరంగా తమ జీవితాలను చక్కచేసుకునేలా చేసారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం మాకు తీరని లోటు. అయినప్పటికి ఒకానొక రోజు ప్రభువు సన్నిధిలో ఆయనను కలుస్తామన్న నిరీక్షణ మాకు ఉంది.

దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు 2011వ సంవత్సరం జూలై నెల 15వ తేదీన తను అత్యధికంగా ప్రేమించే యేసు ప్రభువు సన్నిధికి చేరుకున్నారు. 17-07-2011న సాయంత్రం 4 గంటలకు నారాయణగూడ సిమెట్రీలో భూస్థాపన కార్యక్రమం దైవజనులు జి. శామ్యూలు (నారాయణగూడ బాప్టిస్ట్ చర్చి పాస్టర్) గారి సమక్షంలో దైవ వాక్యానుసారంగా జరిగింది. 19-07-2011న సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, సికింద్రాబాద్‌లో మెమోరియల్ సర్వీసు జరిగింది. ఈ సమావేశానికి చెన్నై నుంచి వచ్చిన పాస్టర్ డాక్టర్ ఎన్. జయపాల్ గారు ముఖ్య ప్రసంగికులుగా వ్యవహరించారు.

*-రాయసం గిరిజ (ఆరార్కే గారి కోడలు)*

## పాఠకులకో సదవకాశం... మీరే రచయితలు!

దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి.
వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం.
పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక.
తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.

స్వస్థత కావాలంటే నూనెలు, రుమాళ్లు ఎవరో అమ్మితే అవి మీరు కొనుక్కుంటే రాదు. మీ'లో' వాక్యం నిండుతున్నకొలదీ వస్తుంది!

-బ్రదర్ నిత్యానందం, శ్రీకాకుళం



లోకోక్తి : ఏ పని విషయంలోనూ నావల్ల కాదు అనొద్దు. ఎందుకంటే ప్రయత్నించకపోతే ఏదీ ఎప్పటికీ రాదు




ముందు జరిగినదే ఇప్పుడును జరుగును ; జరుగబోవునది పూర్వమందు జరిగినదే ;
జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును - బైబిల్

*విశాఖ విశ్వాసులు సభల్లో దేవుని దర్శించింది మునుపటి దినాల్లోనే!*
*మరలా ఇప్పుడు అదే జరగబోతోంది!*

విశాఖలో కడవరి వర్షం

**2012 జనవరి**

**12, 13, 14, 15 తేదీల్లో...**

## విమోచన మహోత్సవాలు

ప్రముఖ క్రైస్తవనాయకులు



బిషప్. రెవ.డా. **ఎం.ఎ.పాల్** గారు మరియు
**క్రైస్ట్ చర్చ్ బ్రాంచీల విశ్వాసుల ఆధ్వర్యంలో**
విశాఖ సెంట్రల్ కమిటీ నాయకుల సహకారంతో


నిర్వహిస్తున్న ఈ సభలు మీ ఆత్మీయ జీవితానికి 'క్షేమాభివృద్ధి'ని
కలుగజేయాలని మా ప్రార్థన

**రండి! మీ బంధుమిత్రులను తీసుకురండి!!**
**దేవుని కార్యాలను ప్రత్యక్షపరచండి!!!**

అందరికీ ఆశీర్వాదకరంగా ఉండేట్లు ఇప్పటినుండే మీ ప్రార్థనా సహకారాలందించండి!
గమనిక : స్థలము, ప్రసంగీకుల సంపూర్ణ వివరాలు వచ్చే సంచికల్లో...

Y.L. Ravi Raju 9393121588     CHRISTAVANAADU

# స్మృత్యంజలి



ఆచార్య ఆరార్కే మూర్తి గారు

రచన
**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం



మూర్తిగారి పార్థివదేహం
మన్నైనది మంటికి చేరింది. ఆత్మ దేవునియొద్దకు
చేరింది.
నేలరాలుతాయి సుమాలన్నీ
తృటిలోనే పరిమళమంతా బుగ్గిపాలైపోతుంది.
ఆత్మబంధువు ఆచార్య ఆర్.ఆర్.కె. మూర్తిగారి
దేహంనేలకొరిగినా
విత్తిన వాక్యమనెడి సుమాలెన్నో
విశ్వమంతా సుపరిమళాన్ని వెదజల్లుతునే ఉంటాయి.
ఆత్మల వెతుకులాటే గమ్యంగా
మూర్తిభవించిన మూర్తిమత్వమే సొత్తుగా
నెరసిన కేశసౌందర్యమే కిరీటంగా
చెరగని చిరునగవే తొణికిసలాడగా
ఛలోక్తులే సృజనాత్మకంగా
పరభాగ్యమే విజయరహస్యంగా
నోటవంచిన పసిడిపలుకులే సాహిత్యపరంపరలుగా
దైవవరంగా
నిరాడంబరతే నిత్యానందంగా
బ్రతుకుబాట నడచిన ప్రేమమూర్తీ!

నువ్వులేవన్న సత్యం
క్రైస్తవలోకం జీర్ణించుకోలేకున్నది.
అచేతనమూర్తిని గాంచి
అశ్రునయగాలతో అంతిమ వీడ్కోలు పలికింది.
మమువీడి నిత్యలోకానికేగినా
మీవాక్యామృత ఉపదేశాలు మాత్రం.
వెన్నుతట్టి లేపుతున్నాయి.
మర్రిలా వెర్రిలా ఎదిగిపోవద్దుసుమా!
అది తనపంచన మరో విత్తుకు చోటీయనేఈయదు.
అంటూ హెచ్చరించారు.
ధనవంతుడైపోడానికి దరిద్రపు ఆరోపన వద్దు అని
చైతన్యపరిచారు.
బైబిల్ అంతా శ్రీయేసుకర్ణామృతమే అని
ఉత్తేజపరచి శ్రీయేసు రాజువార్త చాటి
తుది శ్వాసవరకు అలయక
ఆత్మాభిషేకంతో పరుగిడిన యుద్ధవీరుడు
మన ఆశ్చర్య ఆర్.ఆర్.కె. మూర్తి గార్కి
బాధాతప్తహృదయంతో
శ్రద్ధాంజలి ఘటిస్తూ...

**ఓ కాపరీ..! నీ యొద్దనున్న విశ్వాసులను మరో సేవకుడు తీసుకెళ్తున్నారా? లేక నీకుగా నీవే వారిని చేజార్చుకుంటున్నావా? ఆలోచించు! - బ్రదర్ వైకెయార్**

**టిప్స్:**

❊ నెయ్యి మంచి సువాసన, రుచి కలిగి ఉండాలంటే.. ఇంట్లో నెయ్యి తయారు చేస్తున్నప్పుడు అరచెంచా మెంతులు చేర్చండి.

❊ కొత్త ఇంటికి వేసిన రంగులు వాసన వస్తుంటే ఇలా చేయండి.. పింగాణిపాత్రలో రాళ్ల ఉప్పువేసి ఇంట్లో అక్కడక్కడ పెడితే వాసన తగ్గుతుంది.

❊ కిటికీ అద్దాలపై మరకలు తొలగించాలంటే.. తడి వస్త్రానికి ఉప్పు అద్ది తుడవండి.

# తెలుసుకుందాం!


**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



✽ నోబెల్ బహుమతి కింద తనకొచ్చిన సొమ్ములో చాలా భాగాన్ని తెలిసీతెలీని పద్ధతుల్లో ఇన్వెస్ట్ చేసి పోగొట్టుకున్నాడు ఐన్‌స్టీన్.



✽ పేలుడు పదార్థాలను గుర్తించేలా తేనెటీగలకు శిక్షణనివ్వొచ్చు.



✽ ప్రపంచ భూభాగంలో పదో వంతును హిమాలయాలు ఆక్రమిస్తున్నాయి.

✽ మలేషియాలో ప్రదర్శనకు ఉంచిన ఒక పెన్సిల్ పొడవు 65 అడుగులు.

✽ అమెరికాలోని మిన్నెసొటా రాష్ట్రంలో 11,842 సరస్సులున్నాయి. ఈ రాష్ట్రాన్ని 'ల్యాండ్ ఆఫ్ 10000 లేక్స్'గా వ్యవహరిస్తారు.

✽ మానవ శరీరం వెయ్యికి పైగా జాతుల బ్యాక్టీరియాకు ఆవాసం.



✽ ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఏడాదికి సగటున 62,05,000 సార్లు కళ్లార్పుతాడు.

✽ పదిహేడో శతాబ్దానికి ముందు గోల్ఫ్ ఆడేందుకు చెక్కబంతుల్ని ఉపయోగించేవారు.



✽ 19వ శాతాబ్దంలో కనిపెట్టడానికి ఎక్కువ మందిచే కృషిచేయబడిన వస్తువు వాషింగ్‌మెషీన్. ఆ శతాబ్దంలో 1804 నుంచి 1873 మధ్య కాలంలో అమెరికా ప్రభుత్వం వాషింగ్‌మెషీన్ తయారీ పరిజ్ఞానానికి సంబంధించి 1676 పేటెంట్లు జారీచేసింది.

✽ బ్యాగ్‌పైప్ సంగీత వాద్యంలో బ్యాగ్‌ని ఎక్కువగా గొర్రె చర్మంతోనే తయారుచేస్తారు.

✽ ఆకాశంలో బాగా ఎత్తున ఎగిరే పెరిగ్రిన్ ఫాల్కన్ పక్షి నేలమీదున్న తన వేటను తన్నుకుపోయేటందుకు గంటకు 250 మైళ్ల వేగంతో కిందకు దూసుకెళ్తుంది.

✽ అంతరిక్షం నుంచి చూస్తే అత్యంత ప్రకాశవంతంగా కనిపించే నగరం లాస్‌వెగాస్.

✽ పెట్రోలు సాంద్రత పగటికన్నా రాత్రివేళల్లో అధికంగా ఉంటుంది.



సంచలనం! సంచలనం!! సంచలనం!!!

క్రైస్తవ పేపర్లలో ఇట్టి వివరణలేవైనా 'క్రైస్తవనాడు' కే సాధ్యం!

# 'ఆ ప్రవక్త' ఎవరు?

బైబిల్లో 'ఆ ప్రవక్త' అని నూతన నిబంధనలో చూడగలం. దానిపై అనేకుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. ముస్లింలైతే దీనిపై వితండవాదాలు చేస్తూ 'ఆ ప్రవక్త' తమకు చెందిన వ్యక్తేనని పుస్తకాలు, కరపత్రాలే గాక సభలు జరుపుతూ చెబుతున్నారు. అంతేగాక మరింత ముందుకెళ్లి.. క్రైస్తవ సహోదరులు బైబిల్లో గల ప్రతి విషయంపై బోధలు, రచనలు చేస్తున్నారు గాని 'ఆ ప్రవక్త' అన్న దానిపై మాత్రం మౌనం దాలుస్తున్నారంటున్నారు. ఈ విషయం 'క్రైస్తవనాడు' దృష్టికొచ్చింది. ఇక జరిగేదేంటో పాఠకులైన మీకు తెల్సిందే. 'క్రైస్తవనాడు' దృష్టికొచ్చిన వెంటనే దానిపై లేఖనానుసారంగా వివరణ వస్తుందన్నది మీరే అనేకులకు చెబుతారన్నది మాకు తెలుసు. ఆ వివరణను పాఠకులైన మీరు సాధ్యమైనంత మట్టుకు మీకు తెలిసిన ప్రతి సహోదరునితోను పంచుకోవాలని ఈసారి కోరుతున్నాం. తద్వారా బైబిల్లోగల దేవుని ఉద్దేశ్యాల్లో సర్వసత్యమేంటో అందరికి తెలుస్తుంది. 'క్రైస్తవనాడు' ఆవిర్భావ కారణం అదే! నే బతికున్నంత వరకు 'సర్వసత్యమేంటో' తెలియజేస్తూనే ఉంటాను. అందుకు మీ ప్రార్థనా సహకారాలు మరింత అవసరం. మా కుటుంబాన్ని ఇలా చెప్పనలవికాని విధాన వాడుకొంటున్నందున ఆయన ప్రేమను బట్టి 'దేవునికి స్తోత్రము'.

'ఆ ప్రవక్త' ఎవరు?' 'అంతిమ ప్రవక్త ఎవరు?' బ్రదర్ వైకెయార్ వివరణ ఆగష్టు ప్రత్యేక సంచికలో...

## అవునా? కాదా?

అనాథ శరణాలయాలను ఏ సంపాదనా లేనివారు పెట్టుట సొమ్ములు దండుకొనేందుకే. అమాయక బాలలను చూపి విదేశీ, స్వదేశీయుల దగ్గర దండుకొంటున్న క్రైస్తవులనిపించుకుంటున్న వారందరూ ముష్టోళ్లే! ఆ సొమ్ములతో తామంతకమునెపెన్నడు ఎరుగని భూ, వస్తువాహన సముదాయాన్ని కూర్చుకొంటున్నవారే!! విలాసాలు వెలగబెడుతూ లగ్జరీ కార్లలో తిరుగుతూ దర్పం వెలిబుచ్చుట అట్టి ముష్టోళ్లకు తగునా? అంటూ ఎందరో క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు. బైబిలు ఎరుగని క్రైస్తవేతరులు నడిపేవాటి సంగతి మనకు అప్రస్తుతం. కానీ నిరంతరం బైబిలు చదువుతున్నామంటూ, ప్రార్థిస్తున్నామంటూ దేవుని గూర్చి తెలుపుతున్నామంటూ గొప్పలు పోయే వీరు అలా బతుకుట కడుశోచనీయం. అసలు బైబిల్లో గల దైవోద్దేశ్యాలు వీరికి అర్థమవలేదన్నది మాత్రం వాస్తవం..!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — నమ్మలేని నిజాలు

ఇది 2000 సంవత్సరాల క్రితం బైబిలు గ్రంథంలోని క్రొత్త నిబంధన అనే రెండవ భాగంలో ఉటంకించబడిన ఉదంతం. ఒక బాలుడు ఒక కన్యకు దైవాత్మ శక్తితో పురుష సంపర్కం లేకుండా పుట్టాడు. జనానికి ఇది మింగుడు పడే లోపల బాలుడు ముప్పయ్యేళ్ళ యువకుడయ్యాడు. దేవుడిని గురించిన రహస్యాలను, లోతైన వైదాంతిక సిద్ధాంతాలను, అటు పామర జనానికి, ఇటు మేధావి వర్గానికి వివరించడం మొదలు పెట్టాడు. వాళ్ళకి సాయం చెయ్యమని ప్రబోధించాడు. దేవుడికీ, తనకీ, ఆత్మకూ బేధం లేదన్నాడు.

తండోపతండాలుగా జనం అతడిని వెంబడించారు. నాటి పాలకులకు భయం కలిగింది. "వీడు గాని పాలకుడు కాబోడు గదా" అని గడగడలాడారు. "నాది ఈ లోక రాజ్యం కాదు, పరలోక రాజ్యం" అని చెప్పినా వినలేదు. సిలువపై చంపేశారు. ఆయన మళ్ళీ బ్రతికాడు. మనుష్యులందరూ చూస్తూ ఉండగా మేఘాలపై ఆసీనుడై ఆకాశంలోకి అంతర్థానమయ్యాడు.

ఇప్పుడెక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు. పుట్టడం, చావడం, లేవడం నిజాలేనా? అనుమానాలు తీరాలంటే మాకు వ్రాయండి. క్రొత్త నిబంధన ఉచితంగా పంపిస్తాం. చదవండి. తమాషాకి వ్రాసి తెప్పించుకుంటే నష్టపోయేది మీరే.

**నిరీక్షణ**

—— ఇదీ అడ్రసు

పోస్టుబాక్స్ నెం.608,సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

క్రైస్తవేతరులకు

క్రైస్తవులు యేసుక్రీస్తును గూర్చి ఇతరులకు సులువుగా తెలిపేందుకు

# సువార్త సులువుగా...

గతపక్షం యేసు మన తలవెంట్రుకలను గురించి చెప్పిన నిజాన్ని చదివారు. ఈ పక్షంలోను మన శరీరాన్ని గురించి యేసు చెప్పినదే మరో సంగతిని చదవండి.

★ మీలో ఎవడు చింతించుట వలన తన యెత్తు మూరెడు ఎక్కువ చేసికొనగలడు?

యేసు ఇలా ప్రశ్నించారానాడు. కాని ఇప్పటికీ ఎప్పటికీ దానికి జవాబు మనిషి చెప్పలేడు. జవాబివ్వాలంటే తన ఎత్తును మూరెడు పెంచే మందు కనిపెట్టాలి. మనిషి ఎత్తుపెంచే ఎటువంటి మందులూ లేవు టెక్నిక్కులూ లేవు.. రావు. **మనిషికి తన ఎత్తును పెంచే శక్తే ఉంటే ప్రపంచంలో పొట్టోళ్లే ఉండరు.** ప్రతి వారు తాము ఎత్తుగా ఉండేందుకే ప్రయత్నిస్తారు. తమ పిల్లలను కూడా పొడవుగా అందర్లో పత్యేకులుగా చూడాలనుకుంటారు. అలా అందరూ ఆలోచిస్తే..? ఆరడుగుల ఎత్తు, బలిష్టంగా ఉంటే చుట్టూ ఉన్నవారు వారిని చూచి భయపడతారు. వారేది చెబితే ఆ ప్రాంతాల్లోనున్న వారు అది చేయుటకు సందేహించక వారి యెడల భయంతో చేస్తుంటారు. అది చివరకు వారిలో దుర్మార్గాన్ని ప్రేరేపిస్తే? వారికంటే ఎత్తుగా ఉండాలని పోటీతత్వం పెరిగి సమాజం అశాంతికి గురౌతుంది. తద్వారా ప్రక్కప్రక్కనున్న ఇండ్లలోని వారే ఒకరిపై ఒకరు తమకున్న భారీ దేహాలతో విరుచుకు పడతారన్నది నిజం! అలా అంతకంతకూ ఒకరిపై ఒకరు పోటీతత్వంతో తమ యెత్తులను పెంచుకుంటూ పోతుంటే ఈ లోకం ఎలా ఉంటుందో ఓ సారి ఊహిస్తేనే గగుర్పాటు కలుగుతుంది. అప్పుడెవరూ ఈ లోకంలో సుఖశాంతులలో జీవించలేరు. అందువల్లే మనుష్యుల యెత్తును దేవుడు నిర్ణయించారు. అంతకు మించి ఎవరూ పెరగరు. అది కూడా కొంతవయస్సు వచ్చే వరకేనన్నది గమనార్హం. మనము ఎరుగుదుము. దీన్ని ఎవరు నిర్ణయించారు? ఎవరు నియమించారు? అని ప్రశ్నించండి. జవాబుగా మనదగ్గరున్న బైబిల్లో యేసు పలికిన పై మాటను గుర్తుచేసి, యేసును గూర్చిన సువార్తను ప్రకటించండి. మనుష్యుల దేహాన్ని గురించి ఆయన అంత స్పష్టంగా ఎలా చెప్పగలిగారని అడగండి. తాను చేయనిదాన్ని, నిర్మించనిదాన్ని గూర్చి మనిషి చెప్పలేడు. చెప్పాలంటే వాటిని వారే చేసుండాలి. ఆ విధంగా ఆలోచన రేకెత్తించి యేసు మన శరీర నిర్మాణకులని ఎలుగెత్తి చాటాలి. యేసు చెప్పిన ఆ సత్యాన్నే మేం చెబుతున్నామని ఇతరులకు యేసుని ప్రకటించండి. ఆలోచించమనండి.

క్రైస్తవనాడు మొదటిపేజీలోను, ఇచ్చటను ఇవ్వబడింది ఇతరులను నొప్పించక సువార్త చెప్పుట ఎలాగో క్రైస్తవులకు నేర్పుటయే

వైకెయార్

# మీరు తీర్పు తీర్చండి!

నమ్మట్లేదా?

అయితే చదవండి!!

సర్వసత్యము సులువుగా...

అన్న అంశంలో వచ్చే సంచికలో...

## టిప్స్

❊ ముఖం మీద ముడతలు ఉంటే గుడ్డులోని తెల్లసొనకు చిటికెడు పంచదార కలిపి ముఖం మీద పావుగంట సేపు మర్ధన చేయాలి. అనంతరం గోరువెచ్చని నీటిలో ముఖం కడిగేస్తే సరిపోతుంది.

❊ స్నానానికి ముందు బకెట్ నీళ్లలో తులసి రసం కలిపితే చర్మవ్యాధులు దరిచేరవు.

❊ దుస్తుల్లో నాఫ్తలిన్ గోళీలకు బదులు, లవంగాలు పెడితే అవి అరోమా వాసన వెదజల్లుతాయి.



# మహానుభావులు...

# రాయసం రాధాకృష్ణమూర్తి (ఆరార్కేమూర్తి) గారి

## నూతన బోధలు ఇకపై వినలేము.. కనలేము!!

**1927 - 2011**

★ ...నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొలనసాగించుకొనుడి. (బైబిల్)

### ఆయనతో నాకున్న కొద్ది సమయ ముఖాముఖి పరిచయం... గుర్తు చేసుకుంటున్నా.

క్రీస్తులో నా జీవితం కేవలం పన్నెండేళ్లే. అంతకు ముందు బైబిలును అస్సలు చదువని కుటుంబం మాది. క్రీ.శ. 1998లో యేసుక్రీస్తు నన్ను పిలుచుకున్న విధానం నాకిప్పటికీ ఆశ్చర్యమే! ఎవరూ సువార్త మాకు చెప్పలేదు. అదే సంవత్సరం జూలై 19న నా భార్యాపిల్లలను చర్చికెళ్లమన్నాను. వారు ఆశ్యర్యపోయారు. అందుక్కారణం నా పాతజీవితమే. ప్రస్తుతమది అప్రస్తుతం. వారు విశాఖలో మేమున్న పి.యం.పాలెం ఆ చివరనుంచి ఈ చివరకు నడుచుకుని చర్చిలు వెతుకుతూ వెళ్లారు. ఎక్కడకెళ్లాలో తెలియదు వారికి. చర్చిలో ఏం ఉంటుందో, ఎలాంటి పరిస్థితులో వారసలే ఎరుగరు. నేను వెళ్లమన్నాను వారు వెళ్లారు. చివర్లో గల చర్చిలో పాటలు వినబడుతుంటే గేటుముందర నిలుచుని వింటున్నారు. ఆ పాస్టరు గారు లోపలికి ఆహ్వానిస్తే వెళ్లారు. నేనెందుకెళ్లమన్నానో అప్పట్లో నాకే తెలియదు. ఇప్పుడు నా జీవితంలో ఒక్కొక్కటిగా జరుగుతున్న సంగతులను బట్టి నాపైనున్న ప్రభువు ప్రణాళిక అవగాహనౌతుంది.. అవుతూనే ఉంటుంది. ఆ తర్వాత నేను క్రీ.శ. 2002 నుంచి **పండిట్ సిహెచ్ ఫ్రాన్సిస్** గారి పుస్తకాలు విపరీతంగా చదివేవాడను. వాటిని అనేకులకు పరిచయం చేసి వారికిచ్చే వాడిని. తర్వాత క్రీ.శ. 2004 నుంచి దేవుడు నన్నో కరపత్ర రచయితనుగా మార్చారు. క్రీ.శ. 2006 నుంచి 'క్రైస్తవనాడు' పేపరుకు నన్నో ఎడిటర్‌గా మలచి తన పరిచర్యకు వాడుకుంటున్న 'దేవునికి స్తోత్రము'.

క్రీ.శ. 2008లో **పండిట్ సిహెచ్ ఫ్రాన్సిస్** గార్ని ఎలాగైనా చూడాలన్నది నా బలమైన కోరిక. అప్పటికి నాకు **ఆచార్య ఆరార్కే** గారు ఎలా ఉంటారో, ఎలా చెబుతారో కూడా తెలియదు. **పండిట్ సిహెచ్ ఫ్రాన్సిస్** గార్ని ఎలాగైనా కలవాలనుకున్నా కలవలేకపోయాను. ఆయన మరణించారు. అది నాకొక బాధగా మిగిలే ఉంది. తదుపరి దినాల్లో క్రైస్తవ టివి చానళ్లో **ఆచార్య ఆరార్కే** బోధలు వినుటే గాక ఆయన్ను చూచే అవకాశమూ కలిగింది. 'క్రైస్తవనాడు' వలన ఆయన నన్ను గుర్తించారు. ఓ ఉత్తరం రాసారు. అది మా కుటుంబాన్ని ఆశ్చర్యానందాలకు గురిచేసింది. క్రీ.శ. 2010లో హైద్రాబాద్‌లో ఆయనింటికెళ్లా. ఆ ముందురాత్రే ఆయన చెన్నై హాస్పటల్ నుంచి వచ్చారన్నారు. లేకుంటే కలవలేకపోయే వాడిని. ఎందుకంటే నాడు నేను విశాఖ వచ్చేస్తూ ఓసారి కలవాలని వెళ్లాను. దేవుడు నాకు **పండిట్ సిహెచ్ ఫ్రాన్సిస్** గార్ని కలిసే అవకాశం ఇవ్వలేదు గాని **ఆచార్య ఆరార్కే** గార్ని కలిసి మాట్లాడే అవకాశాన్నిచ్చారు. అది కేవలం ప్రభువు ప్రణాళికేనని నా బలమైన నమ్మకం. ఎందుకంటే **ఆచార్య ఆరార్కే** గార్ని చూచుట **అదే మొదటిసారి, చివరిసారి.**

'క్రైస్తవనాడు' నిర్భయంగా రాస్తున్న రాతలు, వివరిస్తున్న దేవుని లేఖన మర్మాలు నన్నెంతో కట్టిపడేసాయని ఆయన అన్నారు. ఆ సంవత్సరం ఆగష్టు నెలలో 5వ సంవత్సరంలో 'క్రైస్తవనాడు' ప్రవేశిస్తుందంటే 'చేదువేరు' అన్న ఆర్టికల్ రాసిచ్చారు. గ్రీటింగ్స్ కూడా పంపారు. అవి 'క్రైస్తవనాడు' పాఠకులు గతేడాది చదివారు. అవి మరోసారి ప్రచురిస్తాం.

వయసులోను, అనుభవంలోను ఆయనెంతో పెద్దవారైనా నాబోటి వానిని గుర్తించి గౌరవించారు. భోజనం చేసి వెళ్లమని ఆదరణ చూపారు. నా కుటుంబాన్నంతా తీసుకురమ్మన్నారు. ముఖ్యంగా మా పెద్దబాబు రాతలను అభినందించి బాబును చూడాలన్నారు. ఇవేమి కుదర్లేదు. క్రీ.శ. 2011 జూన్‌లో నేను నా భార్యా వెళ్లాము. ఫోన్ చేశాము వస్తామని. రాత్రయింది, ప్రొద్దున్నే రమ్మని ఆయన కోడలు చెప్పారు. మాకు పరిస్థితులు అనుకూలించలేదు. అంతే! నా భార్యాబిడ్డలు ఆయన్ను చూడలేకపోయారు. కానీ **ఆచార్య ఆరార్కే మూర్తి** గార్ని మరియు **పండిట్ సిహెచ్ ఫ్రాన్సిస్** గార్నే గాక అట్టి **మహానుభావులైన** దేవుని సేవకులెందర్నో తప్పక మేం మరలా చూస్తామన్న నిరీక్షణ ప్రభువులో కలిగున్నాం.


క్రీస్తునందున్న ఎవర్నైనా చూడాలని ఉన్నప్పుడు వాయిదా వేయక అవకాశం కల్పించుకొని వెళ్లి చూడాలన్న గొప్ప పాఠాన్ని దేవుడు మాకిలా నేర్పారు. 'దేవునికి స్తోత్రము'.

**ఆచార్య ఆరార్కే** గారు గతేడాది నే వెళ్లినప్పుడు నన్నో నాయకత్వ లక్షణాలు గలవానిగా చెబుతూ ఇట్టి నిబద్ధత, నిజాయితీ, నిర్భయంగా దేవుని సేవ చేయు నాయకులెందర్నో ప్రభువు లేపాలని నన్నాశీర్వదిస్తూ నాపై చేతులుంచి ప్రార్థించారు. అంతటి మహానుభావుని నా ఈ తక్కువ క్రైస్తవ జీవితంలో పరిచయం చేసి, ఆయన ప్రార్థనతో 'క్రైస్తవనాడు'ను, నన్ను బలపరచిన తండ్రియైన దేవునికి యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నా. 'క్రైస్తవనాడు' విస్తరిస్తూ మరనేక మందిని పరిచయం చేస్తూ మున్ముందుకు ఘనంగా నడుపుచున్న పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసాన్ని బట్టి 'దేవునికి స్తోత్రము'. *- యేసుక్రీస్తునందు సహోదరుడు వై. కనకరాజు, ఎడిటర్*

"శాంతి సమాధానాలతో 'ఆత్మకున్న' గమ్యం 'నిత్యజీవం'... దాన్ని బట్టి 'పరలోకాన్ని' చేర్తారన్నది మనకు సంతోషం"
" సుఖదు:ఖాల 'శరీరాన్నికున్న' గమ్యం 'మరణం' ... దాన్ని బట్టి 'నరలోకాన్ని' వీడుట మనకు బాధాకరము"

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

లోకంలో ఎవర్నైనా చూడాలనుకుంటే సాధ్యమైనంతమట్టుకు వెంటనే వెళ్లి చూడాలి. లేదా మరీ లోకంలో చూడలేము. ఆ బాధ మనల్ని ఎల్లప్పుడు వెంటాడుతూనే ఉంటుంది. ఇది మా విషయంలో జరిగింది. ఇకపై మనలో ఎవరికీ అలా జరుగకుండేట్లు దేవుని ప్రార్థిస్తున్నా.





*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*